జాతీయ లోక్అదాలత్ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - సోంపేట : డిసెంబర్ 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా 6వ అదనపు జడ్జి కె.కిషోర్ బాబు, జూనియర్ సివిల్ జడ్జి వి.పరేష్‌కుమార్‌లు పిలుపునిచ్చారు. ఈ మేరకు కాశీబుగ్గ డిఎస్పీ, సోంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు సర్కిల్ పరిధిలో గల ఎస్సైలు, ఇచ్ఛాపురం, టౌన్, రూరల్ ఎస్సైలతో శుక్రవారం సమావేశం నిర్వ హించారు. రాజీ మార్గంలో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న వివిధ కేసులను పరిశీలించి సాధ్యమైనంత అధిక కేసులను రాజీ అయ్యేలా చూడాలని సూచించారు.

నాణ్యమైన ఎరువులు, విత్తనాలివ్వండి

డీలర్లకు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచన

విశాలాంధ్ర - శ్రీకాకుళం : రబీ సీజన్ (2024-25) కు సంబంధించి రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ డీలర్లకు సూచించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం సాయంత్రం ఆయన జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలిసి జిల్లాలోని ఎరువులు, విత్తనాల హెూల్‌సేల్ డీలర్లు, ప్రాసెసింగ్ యూనిట్ ప్రతినిధులు, వ్యవసాయశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే పలువురు డీలర్లపై జరిమానాలు విధించినట్లు హెచ్చరించారు. నాణ్యమైన విత్తనాలను, ఎరువులను రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని ఆయా కంపెనీదారులను ఆదేశించారు. రానున్న సీజన్లో 77,176 హెక్టార్లలో రబీకి సాధారణ సాగు విస్తీర్ణం అంచనా వేసినట్లు, ఇందుకుగాను 40,225 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉంటుందని గుర్తించామని, ప్రస్తుతం జిల్లాలో 9793 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

మీడియా స్వేచ్ఛపై దాడి తగదు.. 'సాక్షి' ఎడిటర్ పై కేసు అన్యాయం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాస్తే, ప్రసారం చేస్తే మీడియా ప్రతినిధులపై పోలీస్ కేసులో నమోదు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఐజ యు జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు విమర్శించారు. కొన్ని చానళ్లను ప్రసారం చేయవద్దని, కేబుల్ ఆపరేటర్ల పై ఒత్తిడి చేయడం, అధికారం ప్రయోగించి ప్రసారాలను నిలుపు చేయడం, ప్రభుత్వ నిర్ణయాలు వ్యతిరేకిస్తూ వార్తల రాస్తే, ఎడిటర్లపై, ఇతర జర్నలిస్టులపై పోలీసు కేసులు బనాయించడం రాజ్యాంగం ప్రసాదించిన భావ స్వేచ్ఛకు విరుద్ధమని ఆయన అన్నారు.' సాక్షి' పత్రికలో వచ్చిన కథనం ఆధారంగా, పత్రిక ఎడిటర్, ఇతర జర్నలిస్టులు పై విజయవాడ పోలీసులు కేసు నమోదు చేయడానికి ఐజేయు తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఒక కథనం రాసిన జర్నలిస్టులపై గత నెలలో అక్కడ పోలీసులు కేసు నమోదు చేయగా, ఈనెల నాలుగో తేదీన సుప్రీంకోర్టు ఈ కేసును కొట్టి వేసిందని ధర్మారావు గుర్తు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1)(ఎ) ప్రకారం జర్నలిస్టులకు గల భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసినట్టు ఆయన తెలిపారు." జర్నలిస్ట్ రాసినవి కేవలం ప్రభుత్వాన్ని విమర్శించేలా ఉన్నయనే కారణంతో క్రిమినల్ కేసులు పెట్టవద్దు" అని సుప్రీంకోర్టు స్పష్టం చేసినట్టు తెలిపారు. గతంలోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని చట్టాలు, ఇతర నిబంధనల పేరుతో, అధికార బలంతో మీడియా గొంతు నొక్కే ప్రయత్నాలు చేసినా, ప్రజాస్వామిక శక్తుల పోరాటం వల్ల అవి విఫలమైనట్టు ప్రస్తుత కూటమి ప్రభుత్వం గుర్తించాలని కోరారు. మీడియా పట్ల అణచివేసే ధోరణి ని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్ ఈశ్వరరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జగదీష్, చింతాడ అప్పలనాయుడు, స్వామ్నా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం వి మల్లేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సింగూరు శ్రీనివాస్, చిన్నారావు, గరిమెళ్ళ ప్రెస్ క్లబ్ కార్యదర్శి ఎస్ నవచైతన్య, కోశాధికారి చౌదరి సత్యనారాయణ ఖండించారు.

విభిన్న ప్రతిభావంతుల నుండి 'స్వాభిమాన్' వినతుల స్వీకరణ

- ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగించు కోవాలి - జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : దివ్యాంగులు ఎందులోనూ తీసిపోరని జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ప్రతీ నెల మూడవ శుక్రవారం స్వాభిమాన్ వినతుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 18న శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లాలో వివిధ మండలాల నుంచి వచ్చిన దివ్యాంగుల నుండి జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి కవితతో కలసి వినతులు స్వీకరించారు. స్వాభిమాన్ వినతుల స్వీకరణ కార్యక్రమానికి 31 వినతులు వచ్చాయి. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్ మెంట్ ఇవ్వాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ప్రతీ నెల మూడవ శుక్రవారం దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ (స్వాభిమాన్) వినతుల స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, దివ్యాంగులు ఎందులోనూ తీసిపోరన్నారు. జిల్లా కలెక్టర్ తొలిత రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి.మీనాక్షి, రిమ్స్ సూపరిండెంట్ డా షకీలా, డి.సి.హెచ్.యస్.డా. కళ్యాణబాబు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్ కుమార్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంతి శ్రీ, డ్వామా పి.డి బి.సుధాకర్ రావు, డిపిఓ కె.భారతీ సౌజన్య, జిల్లా పరిషత్ సిఈఓ శ్రీధర్ రాజు, జిల్లా ఉపాధి కల్పనాధికారిణి సుధా, గృహ నిర్మాణం సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.నగేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ ఎం. సూర్య కిరణ్, బి.సి కార్పొరేషన్ ఇ.డి గెడ్డెమ్మ, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సాయికుమార్, జిల్లా నలుమూలల నుంచి పలువురు దివ్యాంగులు, బధిరులు, బ్లైండ్ సంఘాల సభ్యులు తదితరులు హాజరయ్యారు.

'దేవుడు నిజమైన స్నేహితుడు' పై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : భగవాన్ సత్యసాయి 99వ జయంతి ఉత్సవాల సందర్భంగా శ్రీసత్యాసాయి సేవాసంస్థ విద్యా విభాగము ప్రతినిధులు దేవుడు నిజమైన స్నేహితుడు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. శ్రీకాకుళం శాఖకి చెందిన మార్పునారాయణ మూర్తి పర్యవేక్షణలో శుక్రవారము దండు గోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 8,9,10 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు సంస్థ అందజేయ నుంది. ఈ సందర్భంగా పాటశాల ప్రధానో పాధ్యాయులు కోత చైతన్య, సంస్థ పరిశీలకులు మార్పు నారాయణమూర్తి మాట్లాడుతూ, సత్యసాయి సంస్థ గొప్ప సేవసంస్థ అని, విధ్యార్థుల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఇటువంటి కార్యక్రమాల వలన విద్యార్థులలో దైవచింతన, నైతిక విలువలు పెంపుదలకు దోహదం చేస్తుందని తెలిపారు. ఉపాద్యాయులు తూట భాస్కరరావు, వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, చిన్నారావు, రవికుమార్, విజయ లక్ష్మి, మార్కండేయులు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పంట తెగుళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : పంటలను రక్షించుకునేందుకు అవసరమైన చర్యలను ఎప్పటికప్పుడు తీటుకోవాలని మండల వ్యవసాయాధికారిణి భార్గవి అన్నారు. శుక్రవారం మండలంలో మశాఖపురం గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. పంటకు తెగుళ్ళు సోకకుండా అప్రమత్తంగా ఉంటూ తగిన మందులను వాడాలని అన్నారు. దోమ పోటును ఎలా గుర్తించాలి, ఎటువంటి యాజమాన్య పద్ధతులు పాటించాలి అనే అంశాలపై అక్కడి రైతులకు అవగాహన కల్పించారు. పలు రకాల పురుగు తెగులు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సహాయకులు ఫార్మింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

సేవలే గుర్తింపు నిస్తాయి

ఎంపీపీ రజని సాయి కుమార్

విశాలాంధ్ర - రణస్థలం : మండలం కేంద్రం ఎంపీడీఓ కార్యాలయం లో ఎంపీపీ పిన్నింటి రజిని సాయికుమార్ అధ్యక్షతన మండల సర్వసభ్య శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఏ అధికారైనా సర్వీసు కాలంలో ప్రజలకు చేసిన సేవలే గుర్తింపునిస్తాయని ఆమె తెలిపారు. ఇటీవల బదిలీ ఆయన ఉద్యోగాలు అందరికీ ఘన సన్మానం నిర్వహించారు. మండల సర్వసభ్య సమావేశం కొనసాగించారు. పలు శాఖల పనితీరు పై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రత్యేక ఆహ్వానితులు పిన్నింటి సాయికుమార్, జడ్పిటిసి సభ్యులు టీ సీతారాం, తాసిల్దార్ ప్రసాదరావు, ఎంపీడీవో ఎం ఈశ్వరరావు, వైస్ ఎంపీపీ ఎం కామరాజు, మండలంలో ఉన్న సర్పంచులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి వేగవంతం : వైస్ ఎంపీపీ లోతుగెడ్డ

విశాలాంధ్ర - కొత్తూరు : గ్రామాలాభివృది కూటమి ప్రభుత్వ లక్ష్యం అని అందుకే వారం రోజుల పాటు అభివృద్ధి పనులకు భూమి పూజ, శంకుస్థాపనలు పండగ వాతావరణంలో ప్రభుత్వం నిర్వహిస్తుంది అని వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వరప్రసాద్ రావు అన్నారు శుక్రవారం మండలం పొన్నూటూరు, కుద్దుగాం, మాకువరం. గ్రామాల్లో పల్లె పండగలో భాగంగా వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజలు చేశారు. న్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాల్లో మౌలిక సదుపాయాలు పెద్దఎత్తున కల్పించేందుకు మునుపెన్నడూ జరగని విధంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి వారం రోజులపాటు నిర్వహించనున్న పల్లె పండుగ వారోత్సవాలల్లో లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్‌రావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో సిసిరోడ్లు, బిటి రోడ్లు, నీటి సంరక్షణ ట్రెంచులు, గోకులాలను పెద్దఎత్తున అన్నిగ్రామాల్లో నిర్మించడం జరుగుతుందన్నారు. ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో నియోజక వర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. మంచి కార్య క్రమాన్ని రూపు దిద్దిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్ లును హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. వారి అడుగుజాడల్లో రూపకల్పన చేసిన "పల్లెపండుగ 'ద్వారా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు నేడు రాష్ట్రంలో శ్రీకారంచుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు,ఎన్డీఏ కూటమి నాయకులు, సర్పంచ్ మాజీ సర్పంచ్లు లోతుగెడ్డ తాతబాబు, పడాల వెంకట కృష్ణ, ఎద్దు సంతోష్, బలగ అప్పారావు నాయుడు, నెల్లి అచ్చుత, అందవరపు శ్రీను, చీకటి వీర్రాజు, పొత్రకుండ మోహన్, దారపు రామకృష్ణ, శమ్మాన ఉదయ్ కుమార్, ఎంపిడిఓ, సచివాలయ సిబ్బంది మొదలగు టిడిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ అటెండెంట్ ఇంట్లో చోరీ...

విశాలాంధ్ర - టెక్కలి : మండల కేంద్రంలో ఉన్న స్థానిక ఎన్టీఆర్ నగర్ 5వ లైన్ లో తాళం వేసి ఉన్న ఇంటిలో దొంగలు చోరీకి పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ అటెండెంట్ గా పనిచేస్తున్న యామిని అనే నర్స్ ఇంట్లో గురువారం అర్ధరాత్రి చోరీ జరిగినట్లు మరుసటి రోజు శుక్రవారం ఉదయం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని పోలీసులు తెలియజేశారు. మెడికల్ అటెండెంట్ యామిని ఫిర్యాదు చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... జిల్లా ఆసుపత్రిలో నైట్ డ్యూటీ కి వెళ్లానని, ఉదయం వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలో ఉన్న బీరువా లాకర్లో దాచి ఉన్న 15 తులాల బంగారం, 60,000 నగదు, వెండి సామాగ్రి చోరీ చేసినట్లు తెలిపారు. ఈ సంఘటనపై టెక్కలి పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఉదయం ఫిర్యాదు చేసినట్లు తెలియజేశారు. అయితే ఫిర్యాదులో భాగంగా సంఘ టనా స్థలానికి వెళ్లి క్లూ టీం దర్యాప్తు చేయగా అదే బీరువాలో సీక్రెట్ లాకర్ ఉందని, అందులో చూడగా 16 తులాల బంగారం సురక్షితంగా ఉన్నట్లు గుర్తించారు. బాధితురాలు యామిని, వారి కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం దొంగి లించిన బంగారం కేవలం మూడు తులాల మాత్రమేనని గుర్తించారు. అయితే రాత్రి వేళల్లో పోలీసులు నిఘా సరిగ్గా లేకపోవడం వలనే ఇలా దొంగతనాలు జరుగుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసామని, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మినీ జాబ్‌మేళాకు 21 మంది ఎంపిక

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో శుక్రవారం నిర్వహించిన మినీ జాబ్ మేళాకు మంచి స్పందన లభించింది. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో జాబ్ మేళాలు నిర్వహించాలన్న ఆదేశాల మేరకు వర్సిటీలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా జరిగింది. ఈ జాబ్‌మేళాకు 3 ప్రైవేటు సంస్థల నుంచి ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. 78 మంది అభ్యర్థులు హాజర కాగా 21 మంది ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెట్ శ్రీ మేనేజర్ కె.అప్పలనాయుడు, వర్సిటీ టీపీవో విద్యాసాగర్ మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగుల సౌకర్యార్థం స్థానికంగానే జాబ్మేళాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు.సాయికుమార్, ప్లేస్మెంటు అధికారి వంశీకృష్ణ, యూఎస్ఈవో శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు ఉంటే సంప్రదించండి : పోలీసు సిబ్బందికి ఎస్పీ సూచన

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : పోలీసు సిబ్బంది వ్యక్తిగత, ఆరోగ్య, వృత్తిరీత్యా ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తన దృష్టికి తీసుకు వస్తే సాధ్యాసాధ్యాలు పరిశీలించి పరిష్కరించనున్నట్లు ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అన్నారు. ఎచ్చెర్లలోని సాయుధ పోలీసు కార్యాలయ ంలో పోలీసు సిబ్బందికి శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. సిబ్బందికి ఎటువంటి సమస్య ఉన్నా, నిత్యం అందుబాటులో ఉంటానన్నారు. అత్యవసర సమయాల్లో ఫోన్ ద్వారా కూడా విషయాన్ని తెలియపర్చవచ్చనన్నారు. సిబ్బంది క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వర్తించాలన్నారు. ఆరోగ్యంపై దృష్టిసారించి మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండేలా ప్లాన్ చేస కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎల్. శేషాద్రి, ఆర్ఐ కె.నర్సింగరావు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

వసతి గృహాలను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలో ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల ప్రభుత్వ కళాశాల బాలుర వసతి గృహం, సాంఘీక సంక్షేమ కళాశాల బాలుర వసతి గృహాలను శుక్రవారం స్థానిక టెక్కలి కోర్టు ఫుల్ అడిషనల్ ఛార్జి సీనియర్ సివిల్ జడ్జి జె. శ్రీనివాసరావు సందర్శించారు. వసతి గృహాలు యొక్క స్థితిగతులను పరిశీలించారు. పిల్లల యొక్క వసతులు, ఆహార పద్దతులు, వైద్య విధానం, వారియొక్క గదులను, వంట గదులను, పిల్లలకు ఇస్తున్న ఆహార పదార్థాలను, ప్రభుత్వ మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం ఇస్తున్నారా లేదా అన్న విషయం గురించి ఆరా తీశారు. అలాగే పిల్లలకు తగు సదుపాయములు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తు ఆహ్వానం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : శ్రీకాకుళం ఏపీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో త్వరలో ప్రారంభం కానున్న హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు సంబంధించిన 18వ బ్యాచ్ నందు చేరుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఏ. విజయకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లైట్ వెహికల్ లైసెన్స్ ఒక సంవత్సరం అనుభవం కలిగి 21 సం నిండిన వారు ఈ హెవీ వెహికల్ డ్రైవింగ్ ట్రైనింగ్‌కు అర్హులని, మొత్తము శిక్షణ 40 రోజుల పాటు వుంటుందని, కావున ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకావాలని కోరారు. వివరాలకు 8074640792, 7382923293 ఈ క్రింది ఫోన్ నంబర్స్‌ను సంప్రదించాలని కోరారు.

సీసీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - టెక్కలి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె పండగలో భాగంగా వేములవాడ పంచాయతీలో సీసీ రహదారి నిర్మాణానికి శుక్రవారం మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లె పండగలో పంచాయతీలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా చేయడమే ఈ పల్లె పండగ ముఖ్య ఉద్దేశమని అన్నారు. కూటమి ప్రభుత్వంలో పంచాయతీలలో ఉన్న గ్రామాల సమస్యలను ఒక్కొక్కటిగా త్వరలోనే పూర్తి అవుతాయని, ప్రతి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతుందని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి రహదారి లేక అనేక ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు ఈ శంకు స్థాపనతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ శంకుస్థాపనలో ఎంపీడీవో లక్ష్మీబాయి, ఏపీవో, హనుమంతు రామకృష్ణ, చాపర గణపతి రావు, దల్లి ప్రసాద్ రెడ్డి, పైల సోమేష్, రోనంకి మల్లేష్, సచివాలయ సిబ్బంది, తదితరి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉల్లాస కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : ఎంపీడీవో అప్పలనాయుడు

విశాలాంధ్ర - జలుమూరు : కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ఉల్లాస కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని మండల అభివృద్ధి అధికారి కే.అప్పలనాయుడు కోరారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన ఈ ప్రత్యేక సమా వేశంలో పాల్గొని మాట్లాడారు. డ్వాక్రా గ్రూపుల్లో ఉన్న నిరక్షరాస్ మహిళలను గుర్తించి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఆ సంఘ సభ్యులను ఇతర అధికారులను సూచించారు. కనీసం సంతకం నేర్చుకునే అవకాశం కల్పించాలని అన్నారు. ఆయనతోపాటు పంచాయతీ విస్తరణ అధికారి పి ఉమామహేశ్వరరావు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులతో గ్రామాలకు మహర్దశ

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులతో గ్రామాలకు మహర్దశ కలిగిందని టీడీపీ నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు కంచిలి మండలం ఎంఎస్‌పల్లి, కొల్లూరు, కుమ్మరి నౌగాం తదితర గ్రామాల్లో లక్షలాది రూపాయల నిధులతో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి నాయకులు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ సీనియర్ నేత మాదిన రామారావు, ఎంపీడీఓ తిరుమలరావు, జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి, ఇప్పిలి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని ఆత్మహత్యపై సత్వర నివేదిక అందించండి

ఏపీ ఎస్సిపిసిఆర్ సభ్యులు సీతారాం

విశాలాంధ్ర - శ్రీకాకుళం : పాతపట్నం రైల్వే స్టేషన్ సమీపంలోగల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో గురువారం ఏడో తరగతి చదువుతున్న 12 ఏళ్ల విద్యార్థిని హాస్టల్ రూమ్ లో తన జడరిబ్బన్‌తో ఆత్మహత్యకు పాల్పడ్డ ఉదంతంపై జిల్లా విద్యాశాఖాధికారులు, ఐ.టీ.డి.ఏ అధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టి సత్వర నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేసినట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపి ఎస్సిపిసిఆర్)సభ్యులు గొండు సీతారాం తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ దసరా సెలవుల అనంతరం స్కూల్ కి చేరుకున్న విద్యార్థిని మృతికి కుటుంబ సభ్యుల ఒత్తిడి గానీ ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా, ఉపాధ్యాయుల వేధింపులు ఏవైనా ఉన్నాయా, ఆత్మ హత్యకు పాల్పడిన అనంతరం తుది ప్రయత్నంగా స్కూల్ అధికారులు ఆసుపత్రికి తీసుకెళ్లడంలో ఆలస్యం ఏదైనా జరిగిందా, ఆసుపత్రి సిబ్బంది అందించిన వైద్య సేవలుపై పూర్తి వివరాలు అందించాలని సూచించారు. అధికారులు సమర్పించే నివేదిక ఆధారంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో కమిషన్ చర్యలకు ఉపక్రమించనున్నట్టు సీతారాం తెలిపారు.

బెదిరింపు ఫోన్ కాల్స్ పై నిరసన..ఎస్పీ గ్రీవెన్స్‌కు జనసేన ఫిర్యాదు

విశాలాంధ్ర - పలాస : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారి పైన మరియు జనసేన పార్టీ పలాస నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ దుర్గారావుకు ఆకతాయిల బెదిరింపు ఫోన్ కాల్స్ కు సంబంధించి చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఎస్పీ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు కోన కృష్ణారావు మాట్లాడుతూ ఆకతాయిల బెదిరింపులపై ఇప్పటికే మూడు పోలీస్ స్టేషన్ లలో జనసైనికులు ఫిర్యాదు చేయడం జరిగిందని, జిల్లా పోలీస్ సూపరిండెంట్ గ్రీవెన్స్ కు ఎస్పీ మహేశ్వర్ రెడ్డి కు స్వయంగా 150 మంది జనసేన నాయకులు, జనసైనికులు వెళ్లి ఫిర్యాదు చేశారని తెలిపారు. పలాసను ప్రశాంతంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరామన్నారు. పలాసలో జరుగుతున్న రౌడీయిజాన్ని అరికట్టి, భవిష్యత్తు లో ఎటువంటి దౌర్జన్యపు సంఘటన జరగకుండా చూడాలని కోరారు.

జీడి రైతాంగాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర - పలాస : ఎన్నికల సందర్భంగా జీడి రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని జీడి రైతు సంఘం జిల్లా కన్వీనరు తెప్పల అజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం సిఐటియు కార్యాలయంలో జరిగిన రైతు ప్రతినిధుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జీడి పిక్కలకు మద్దతు ధర కల్పించి, జీడి అభివృద్ధి బోర్డు, జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. బస్సు యాత్ర సందర్భంగా వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే ఇదే హామీ ఇచ్చారని, నూతన ప్రభుత్వం అధికారం చేపట్టి 4 నెలలైనా జీడి రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు జరపలేదని అన్నారు. ఇదే విషయాన్ని ఇచ్ఛాపురం, పలాస ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇచ్చామని, కేంద్ర ప్రభుత్వం ఆరు పంటలకు మద్దతు ధర ప్రకటించారని, కాని జిల్లాలో లక్షమందిపైగా ఆధార పడి ఉన్న జీడి పంటకు మద్దతు ధర ప్రకటించకపోవడం అన్యాయమని అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రావివలస విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలో ఉన్న జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల రావివలస విద్యార్థులు చిత్రలేఖన పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు ప్రధానోపాధ్యాయులు భారతి శుక్రవారం తెలిపారు. కోనసీమ జిల్లా కాట్రేనికోన కు చెందిన క్రియేటివ్ ఆర్ట్ అకాడమీ వారు గత నెల 29న ఆ సంస్థ 9వ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన పోటీలలో తమ పదోతరగతి విద్యార్థినిలు సిహెచ్ గౌరీ కన్సోలేషన్ బహుమతి పొందినట్లు అలాగే పదోతరగతి చెందిన ఎస్.యశ్వంత్, 9వ తరగతికి చెందిన కల్లూరి జయరాం కూడా ప్రశంస పత్రాలు అందుకున్నారని అన్నారు. ఈ బహుమతులు క్రియేటివ్ ఆర్ట్ అకాడమీ డైరెక్టర్ అంజి ఆకొండి మెమొంటోస్, సర్టిఫికెట్లు పంపించారని, వాటిని శుక్రవారం పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయులు చేతుల మీదగా విద్యార్థులకు అందిజేశారు. వీరికి తర్ఫీదు ఈ పోటీల్లో పాల్గొనేటట్లు తయారు చేసిన పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు మార్పు నారాయణమూర్తి మాస్టారుని ప్రధానోపాధ్యాయులు, కమిటీ చైర్మన్, ఇతర ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. విద్యార్థులు మరిన్ని బహుమతులు సాధించి పాఠశాలకు పేరు తేవాలని వారు ఆకాంక్షించారు.

జాతీయ లోక్అదాలత్‌ను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - టెక్కలి : మండల కేంద్రంలో ఉన్న కోర్టు ఆవరణంలో 14.12.24 తేదీన ఉదయం 10.30 నుండి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించుచున్నట్లు ఫుల్ అడిషనల్ చార్జి సీనియర్ సివిల్ జడ్జి చైర్మన్ జె. శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోక్అదాలత్‌లో రాజీకి అనుకూలమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు ఇరు పార్టీల అంగీకారంతో పరిష్కరించబడునని, ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని, రాజీయే రాజమార్గమని, రాజీకి వీలైనన్ని ఎక్కువ కేసులును లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని, లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని అన్నారు. అలాగే లోక్ అదాలత్ లో సివిల్ కేసులు పరిష్కారమైతే కోర్ట ఫీజు కూడా వాపసు ఇవ్వబడునని తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం కోర్టుల పరిధిలోని ఉన్న న్యాయవాదులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ రాజీకి అనుకూలమైన వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేందుకు న్యాయవాదులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో టెక్కలి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు డివి.వివేకానంద, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆపార్ నమోదులో అప్రమత్తంగా వ్యవహరించాలి

విశాలాంధ్ర - కవిటీ : అపార్ నమోదులో ప్రధానోపాధ్యాయులు అప్రమత్తంగా వ్యవహ రించాలని ఎంఈవో ధనుంజయ మజ్జి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎంఆర్సీ వద్ద ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపార్ నమోదులో విద్యార్థుల డేటాను అడ్మిషన్ నెంబర్, పుట్టినతేది, తరగతి, ఆధార్ (విద్యార్థితో పాటు తల్లిదండ్రులు) నెంబర్ సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. తప్పులు దొర్లితే విద్యార్థుల భవిష్యత్తు ఇబ్బందుల్లో పడుతుందని హెచ్చరించారు. డేటాను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

22న ఉత్తరాంధ్ర ప్రాంతీయ సదస్సు విజయవంతం చేయండి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విజ్ఞప్తి

విశాలాంధ్ర - ఆమదాలవలస : గ్రావిటీ ద్వారా సాగునీరు అందించాలని లిఫ్టు ద్వారా సకాలంలో సాగునీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఓపెన్ హెడ్ ఛానల్ ద్వారా సాగునీరు అందించడం లో పాలకుల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఓపెన్ హెడ్ ఛానల్ ద్వా రా సాగునీటి కాలువలను పరిశీలించారు. నాగావళి నది పరివాహక ప్రాంతంలో ఉన్న భూములు అక్టోబర్ వచ్చినప్పటికీ తాగు నీరు అందక పంట పొలాలు ఎండిపోయాయ ని దీంతో రైతులు కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఓపెన్ హెడ్ చాన ల్స్ అన్నీ కూడా శిథిలావస్థకు చేరుకోవడం తోపాటు ఇసుక మేటలు, తుప్పలు, డొంకలు పిచ్చి మొక్కలతో కాలువలు దర్శన మిస్తున్నాయి. అక్టోబర్ 18 వచ్చినప్పటికీ చుక్క సాగు నీరు కాలువ ద్వారా రాకపోవడంతో రైతులు ఆకాశం వైపు చూస్తూ వర్షాధారం కోసం ఎదురుచూస్తున్నారు. వేల రూపాయ లు పెట్టుబడి పెట్టి నేడు చేను పొట్ట దశ వీడి విన్ను పొడుస్తున్న సమయంలో ఇటు వర్షపు నీరు గాని అటు కాలువ మీరు కానీ రాక పెట్టి న పెట్టుబడులు నేలపాలు అవుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే రవి కుమారుని కలిసి రైతు లు సాగునీరు గురించి విజ్ఞప్తి చేయగా లిఫ్ట్ ఏర్పాటు చేయుటకు అధికారులకు సాధ్య సాధ్యాల గురించి సూచన చేశారు. రైతుకు నీరు ఇవ్వడం ఎంత అవసరమో

తదుపరి శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత కూడా పెద్దలపై ఉంటుంది. తాత్కాలిక ఉప శమన కార్యక్రమముల కన్నా దీర్ఘకాలిక శాశ్వి త సమస్య పరిష్కరిం చూపడం అవసరం. బూర్జ మండల కాలువల రైతులు ఎదుర్కొం టున్న సమస్యకు మూడు పరిష్కారాలు ఉన్నాయి. ఒకటి వంశధార నుండి పాల కొండ మండలం ఓనిగడ్డకు అనుసంధానం చేయటం.తోటపల్లి నుండి ఓపెన్ హెడ్ చాన ల్స్ కి ఓనిగడ్డకు అనుసంధానం చేయడం. గోదావరి నది నుండి బాబు జగ్జీవన్ రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా 17వేల ఎకరాలు సాగును ఇచ్చే హక్కును పొందడం ద్వారా ఆయికట్టు రైతులకు సర్వతోముఖ అభివృద్ధి చెందటానికి ఎంతో ఉపయోగపడ తాయని వాటికోసం స్థానిక శాసనసభ్యులు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కోరుతున్నారు. వాస్తవానికి నాగావళి నదిలో ఉన్న నీరు నారాయణపురం దగ్గర వాడుకో వలసి నప్పటికి వినియోగించుకో లేకపోవడం వల్ల ఒకవైపు ఎచ్చెర్ల మండలం పొన్నాడ తది తర 13 పంచాయతీలకు సాగునీరు అంద టం లేదు. నాగవళి నది నుండి 19 టీఎంసీల నీరు ప్రతి ఏటా సముద్రంలో వృధాగా కలుసి పోతుందని గుర్తు చేశారు. ఉన్న నీటిని ఉప యోగించు కోకుండా పనిచేయని లిఫ్టులు ద్వారా సాగునీరు గురించి ఆలోచించడం సరికాదని ఆయన అన్నారు.

- 22న ఉత్తరాం ధ్ర ప్రాంతీయ సదస్సు... రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమ స్యల పరిష్కారం గురించి ఉత్తరాంధ్ర ప్రాంతీ య సదస్సును ఈ నెల 22వ తేదీన అనకా పల్లిలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యం లో నిర్వహిస్తున్నామని ఆ కార్యక్రమంలో రైతు పక్షపాతి అనకాపల్లి నియోజకవర్గ శాస నసభ్యులు కొణతాల రామకృష్ణ (ఉత్తరాంధ్ర సాగు నీటి ప్రాజెక్టుల సాధన సమితి కన్వీన ర్), ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ టి లక్ష్మీనారాయణ, అను భవీయులు సాగునీటి నిపుణులు రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఎస్ సత్యనారాయణ రాజు హాజరవుతున్నా రు అని బుడితి అప్పలనాయుడు తెలిపారు. అనకాపల్లి లో జరుగుతున్న ప్రాంతీయ రైతు సదస్సును జయప్రదం చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్వతీపురం మన్యం కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షు లు కిమిడి రామ్మూర్తి నాయుడు, ఆయకట్టు రైతులు దుప్పాడ భాస్కరరావు, మక్క సూర పునాయుడు, రామకృష్ణ, శ్రీనివాసరావు, విస్సు సత్యంనాయుడు, క్రిష్ణ, తవుడు, తవిటినాయుడు, తమ్మినాయుడు ఉన్నారు.

ఆగని ఆక్రమణలు... పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - జలుమూరు : గ్రామీణ ప్రాంతాల్లో రోజు రోజుకు ప్రభుత్వ ఆస్తులను అక్రమ ఆక్రమణలకు గురవుతున్నాయి. రోజురోజుకు పెరుగు తున్న ఈ ఆక్రమణలను అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. జలుమూరు మండలం చిన్న దూగాం జంక్షన్ నుండి తిలారు రైల్వే స్టేషన్కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఏ ప్రాంతం నుండి చేపల వ్యాపారం కోసం వచ్చి శాశ్వత నిర్మాణం చేపట్టడం పలువురు విమర్శిస్తున్నారు. ప్రధాన రైల్వే రోడ్డులో ఇటు రోడ్డు భవనాలు శాఖ వెనుకున్న రైల్వే శాఖ ఆస్తిలో ఇటువంటి కబ్జా జరగడం అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో రైల్వే శాఖ ప్రతిక్షణం ఒక అడుగు ఆస్తిపై చిన్న ఇనుము గజంపై నిఘావేసేదని నేడు నిగా కరువైనందున రైల్వే ఆస్తుల్లో కూడా ఆక్రమణలు చేయడం అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీనిపై పరిశీలించి ఆక్రమణ తొలగించి రైల్వే స్టేషన్కి వెళ్లే రహదారిని పక్కాగా ఏర్పాటు చేయాలని పలువురు కోరారు.

20న హరిపురంలో వ్యవసాయ సదస్సు

విశాలాంధ్ర - మందస : మండలం హరిపురం బాలిగం జంక్షన్ నరేష్ ఫంక్షన్ హాల్ లో ఈనెల 20న వ్యవసాయ సదస్సు నిర్వహిస్తున్నట్టు పలాస నియోజకవర్గం, రైతాంగ సమస్యల సాధన కమిటీ అధ్యక్షుడు మామిడి మాధవరావు తెలిపారు ఈ మేరకు శుక్రవారం హరిపురం మార్పు ట్రస్ట్ గ్రంథాలయంలో రైతు సంఘ సభ్యులు ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించి పంపిణీ చేశారు ఈ సందర్భంగా, ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ సమస్యలు పరిష్కార మార్గాలు అంశంపై వక్త కన్నెగంటి రవి వ్యవసాయ ఆర్థిక నిపుణులు రైతు స్వరాజ్య వేదిక వ్యవస్థాపకులు, వ్యవసాయం మరియు అసంఘటిత కార్మికులు చట్టాలు తీరుతెనులపై కే అన్నపూర్ణ టీకేఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జిల్లా పలాస డివిజన్ వెనుకబాటుతనం నివారణ మార్గాలపై పేరాడ కృష్ణారావు డిటిఎఫ్ జిల్లా కార్యదర్శిలు ఈ అంశాలపై వారు వెల్లడిస్తారని తెలిపారు. వంశధార కాలువను పలాస ఉద్దానం బొడ్డపాడు వేపాడు చెరువు మీదుగా జంతి బంధ సంకుజోడు దామోదర్ సాగర్ గోపాల్ సాగర్ కు అనుసంధానం చేయాలని, తితిలి తుఫాన్ లో సర్వం కోల్పోయిన 7000 మంది రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం అందించాలని, ఉద్దాన ప్రాంతంలో జీడి కొబ్బరి పంటకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి జీడి కొబ్బరి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏళ్ళ తరబడి పూర్తికాని మినీ రిజర్వాయర్లను ప్రధాన ఛానల్ నిర్మాణాలు చేపట్టాలని చెరువు ఆక్రమాలు,పూడికలు, తక్షణమే తొలగించాలని అన్నారు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు స్థాపించి యువతకు ఉద్యోగాలు కల్పించి వలసలు నివారించాలని మత్యకారులకు ఓషన్ స్టోరేజీలు మరబోట్లు చాపల రవాణాకు మినీ వ్యాన్లు, నైలాన్ వలలో 75 శాతం రాయితీపై అందించాలని, ఆదివాసీల అభివృద్ధికి ఐటిడిఏ సబ్ డివిజన్ మందసలో ఏర్పాటు చేసి అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కూరగాయలు పండించే పొందర, కూరాకులకు, బోర్లు ఉచితంగా అందజేయాలని కోరారు. పలాస నియోజకవర్గ రైతాంగ ప్రతినిధులు రైతులు హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘ ప్రతినిధులు, నల్ల హడ్డి గొర్రెల చలపతిరావు రాపాక చిన్నారావు దాసరి శ్రీరాములు డొక్కర వీరస్వామి ఎం.ధర్మారావు లింగమూర్తి సింహాచలం యు.సోమనాదం దుర్యోధన మహేంద్ర రైతు సంఘం అధ్యక్షులు బి.కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

వైసిపి క్యాడర్ సమీక్షలో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - ఆమదాలవలస : బాధ్యతగల ప్రతిపక్షంగా ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేద్దామని మాజీ స్పీకర్ మరియు పార్లమెంట్ పరిశీ లకులు తమ్మినేని సీతారాం అన్నారు. శుక్ర వారం ఆముదాలవలస మండలం, మున్సి పాలిటీ పరిధి వైసిపి క్యాడర్ తో ప్రైవేట్ కళ్యాణ మండపంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములు అనేవి ప్రజాస్వామ్యంలో సర్వసాధారణం అన్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పటి కంటే,ప్రతి పక్షంలో ఉన్నప్పుడే సుశిక్షితులైన కార్యకర్త లపై గురుతర బాధ్యత ఉందన్నారు. ఈ పరిస్థితులలో ఆముదలవలస నియోజక వర్గంలో వైసిపి క్యాడర్ పార్టీ అధినేత ఆదేశానుసారం వనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలపై పోరాటాలకు సిద్ధం ఉం డాలని ఆయన కోరారు. రానున్న ఎన్నిక ల్లో గెలుపే లక్ష్యంగా, సంక్షేమ రాజ్యాన్ని పునః ప్రతిష్ఠ చేసేలా పార్టీ క్యాడర్ గ్రామస్థాయిలో, వార్డు స్థాయిలో ఐక్యతతో పనిచేయాలని కోరారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల్లోనూ కనీస మౌలిక సదుపాయాల కల్ప నకు గత ఐదేళ్లలో విరామం లేకుండా కృషి చేశామన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశామన్నారు.అయినప్పటికీ ఇవేవీ కనిపించకుండా బాధ్యత గల ఎమ్మెల్యే పద విలో ఉండి అవాకులు చవాకులు మాట్లాడ టం స్థానిక శాసనసభ్యునికి తగదన్నారు. మంత్రి పదవిని ఆశించి భంగపడిన స్థానిక శాసనసభ్యులు మతభ్రమించి మాట్లాడు తున్నారన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకా లలో చిన్నస్థాయి ఉద్యోగులపైనా, వివిధ శాఖల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పైన తన ప్రతాపం చూపిస్తున్న స్థానిక శాసనసభ్యుడు, అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తిం చాలన్నారు. గ్రామస్థాయిలో కొనసాగు తున్న పలువురు చిరుద్యోగుల పొట్ట కొట్టడం తగద న్నారు. వారిని విధుల్లో నుంచి తొలగించేలా ఉన్నతాధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా స్థానిక శాసన సభ్యుడు తీరు మార్చుకోవాలన్నారు. తాటా కు చప్పుళ్లకు భయపడేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ బొడ్డేపల్లి రమేష్ కుమార్ బొడ్డేపల్లి నారాయణరావు గురుగు బెల్లి శ్రీనివాసరావు అల్లంశెట్టి ఉమామహేశ్వర రావు, తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తమ రైతు సత్యం మృతి... సంతాపం తెలిపిన రైతులు

విశాలాంధ్ర- పోలాకి : మండలంలో కొత్తపేట గ్రామానికి చెందిన సీపాన సత్యనారాయణ 48 సంవత్సరాలు అనారోగ్యం కారణంగా గురువారం తన స్వగ్రామం కొత్తపేటలో మృతి చందడంతో స్థానిక రైతులు శుక్రవారం సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీటీసీ ప్రతినిధి తూలుగు అశోక్ మాట్లాడుతూ రైతులుకు వ్యాపారుల దగ్గర కొనుగోలు చేసేటప్పుడు సత్యం సరసమైన ధరలకు ఇప్పించి సహాయపడేవాడని విత్తనాలు ఎరువులు కొనేటప్పుడు అన్ని విధాల నేనున్నానంటూ సహాయం లో సాటిలేని ఆదర్శ రైతుగా పనిచేశారని తెలిపారు. అటువంటి రైతు కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా సహాయపడాలని రైతులు కోరారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర - కవిటీ : పోషకాహారం తీసుకోవడం వలనే గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్ వైజర్ పల్లవి అన్నారు. ఈ మేరకు శుక్రవారం కవిటి సెక్టర్ గొండ్యాలపుట్టుగ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కుల ఆన్లైన్ ప్రక్రియ పూర్తికావాలి

విశాలాంధ్ర - పొందూరు : ఉపాధ్యాయులు మార్కుల ఆన్లైన్ ప్రక్రియతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన అన్ని పనులను సకాలంలో పూర్తిచేయాలని శ్రీకాకుళం జిల్లా ఉపవిద్యా శాఖాధికారిణి ఆర్. విజయకుమారి చెప్పారు. మండలంలోని రాపాక, తోలాపి జెడ్పీ ఉన్నత పాఠశాలలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల డైరీ, లెసన్ ప్లాన్లను ఎండిఎం రికార్డులను పరిశీలించారు. పనులన్నీ సకాలంలో పూర్తయ్యేల్లా పర్యవేక్షించాలని హెచ్ఎం ప్రత్మిరాజుకు సూచించారు.

కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర - ఆమదాలవలస : గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు పల్లె పండుగ కార్యక్రమం ఎంతగానో దోహ దపడుతుందని మాజీ ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. ఆమదాలవలస మండలం తొగరం, కలివరం గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన పల్లె పండగ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొగరాం గ్రామంలో 1.39 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణా లు చేపడతామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తాయని పేర్కొన్నారు.మహాత్మ గాంధీజీ కలగన్న గ్రామ స్వరాజ్యం సాధించడం కోస మే పల్లె పండుగ నిర్వహించడం జరుగుతోం దని అన్నారు. ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వం పై పెంచుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పల్లె ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపు తుందన్నారు. ఏ గ్రామంలో ఏ పనులు అవసరమో వాటిని పూర్తి చేసేందు కు అందుకు కావలసిన నిధులు కూడా విడు దల చేయడం జరిగిందన్నారు. మంచి పాలన అందించడమే పాలకుల లక్ష్యమని అందుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుం దన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వా త గ్రామాల్లో మౌలిక సదుపాయాలు పెద్ద ఎత్తున కల్పించేందుకు మునుపెన్నడూ జర గని విధంగా గ్రామ పంచాయతీల్లో అభివృ ద్ధికి వారం రోజులపాటు పల్లె పండుగ వారో త్సవాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గ్రామాల్లో సిసిరోడ్లు, బిటి రోడ్లు, నీటి సంర క్షణ ట్రెంచులు, గోకులాలను పెద్ద ఎత్తున అన్ని గ్రామాల్లో నిర్మిస్తామన్నారు. ఉపాధి నిధులతో ఆమదాలవలస మండలంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేస్తామన్నా రు. మంచి కార్యక్రమాన్ని రూపు దిద్దిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్లకు, స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సంక్షేమ పాలనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తూ పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించే దిశగా కృషి చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, సర్పంచ్ ప్రతినిధి బండి రాజు లు, ఏపీఓ లక్ష్మీ నరసమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సారవకోట మండలంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పర్యటన

విశాలాంధ్ర - జలుమూరు : నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి శనివారం ఉదయం సారవకోట మండలం కుమ్మరగుంట పంచాయతీ లో జరిగే పల్లె పండుగ వారోత్సవాల్లో పాల్గొంటారని స్థానిక నాయకులు తెలిపారు. కుమ్మరగుంట పంచాయతీ తిని మీదుగా కిడిమి రోడ్డు నుండి సోమయ్యపేటకు బీటి రోడ్డు శంకుస్థాపన మరిన్ని రోడ్డులకు అదే రోజు భూమి పూజ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. మండల అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు అధ్యక్షతన జరుగుతాయని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ ఎంపీటీసీలు సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని పార్టీ నేతలు కోరారు.

రక్షణ చట్టంపై కన్వీనర్ రాము హర్షం

విశాలాంధ్ర - రణస్థలం : రాష్ట్ర ప్రభుత్వం బీసీల రక్షణ చట్టం అమలుపై హర్ష నీయమని టీడీపీ రజక సాధికారిక విజయనగరం పార్లమెంటరీ కన్వీనర్ గురజాపు రాము హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రక్షణ చట్టం వలన బీసీలకు ఎంత ఉపయోగ పడుతుందని, అలాగే కులవృత్తుదారులకు మరింత ఉపయోగ పడుతుందన్నారు. రక్షణ చట్టం ఏర్పాటు చేసినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. రజక సాధికారిక రామారావు, శంకరరావు, భాస్కర్ రావు, డి.మహాలక్ష్ము, ఎం. రామారావు, నౌపడ రామారావు, సురేష్, సూర్యనారాయణ లు ఉన్నారు.

అంతరాష్ట్ర సరిహద్దుల్లో పోలీసుల నిఘా...

విశాలాంధ్ర - కొత్తూరు : నివగాం గ్రామం వద్ద ముమ్మరంగా. పోలీసులు వాహన తనిఖీలు చేశారు. కొత్తూరు మండలంలో నివగాం గ్రామం వద్ద శుక్రవారం ఒడిశా -ఆంధ్ర రాష్ట్రాల సరిహద్దు వద్ద ముమ్మరంగా వాహనాలను పరిశీలించామని కొత్తూరు ఎస్సై అహమ్మద్ తెలిపారు. గంజాయి, మద్యం మత్తుపానీయాలు, అక్రమ రవాణాను అరికట్టడానికి నివగాం రోడ్డులో ముమ్మరంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో భాగంగా వాహన దారుల దగ్గర రూ.3,500 జరిమానా విధించామని కొత్తూరు ఎస్సై అహమ్మద్ తెలిపారు. ఈ వాహన తనిఖీల్లో ఆయనతో పాటు కొత్తూరు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కార్మికులకు కనీస వేతనాలు, చట్టబద్ధమైన సెలవులు ఏవీ?

విశాలాంధ్ర - కొత్తూరు : కనీస వేతనాలు, చట్టబద్ధమైన సెలవులను కొత్తూరు ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులుకు అమలు చేయాలని కోరుతూ శుక్రవారం ఆసుపత్రి సూపరెండెంట్ డా.కిషోర్ కుమార్కు కార్మికులు వితిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు సిర్ల.ప్రసాద్. మాట్లాడుతూ, కొత్తూరు కమ్యూనిటీ హాల్ సెంటర్లో గత ఎనిమిది సంవత్సరాలుగా వివిధ విభాగాలలో పారామెడికల్ సిబ్బంది ఎనిమిది మంది పనిచేస్తున్నారు. చట్ట ప్రకారం కనీస వేతనం నెలకు 16 వేల రూపాయలు చెల్లించవలసి ఉన్నది వారాంతపు సెలవులు అమలు చేయాల్సి ఉన్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ విజయ కుమారిలక్ష్మీ మాలతి వెంకటేష్. భవానీ తదితరులు పాల్గొన్నారు.

లక్కీవలస, తాళ్లవలస పంచాయతీలలో పల్లె పండుగ కార్యక్రమాలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం లక్కివలస, తాళ్లవలస పంచాయతీలలో పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా పంచాయితీల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిట్ట రాజులు, ప్రగడ గోపాల్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజలు చేసి శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు, కేంద్ర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడులు సహకారంతో ఈ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయించారని వారన్నారు. ఆయా కార్యక్రమాల్లో లక్కీవలస, తాళ్లవలస పంచాయతీలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, అధికారులు ఉన్నారు.

జనసేవకుడికి ఘనంగా జయంతి వేడుకలు



విశాలాంధ్ర - పొందూరు : పదవి కోసమో, పొగడ్తుల కోసమో, పెరుగుదలకు తహతహలాడుతున్న ఈ రోజుల్లో వాటన్నిటికీ వ్యతిరేకంగా అణగారిన వర్గాల కోసం ఓ సోషల్ వర్కర్గా సేవలం దించిన యంగ్ స్టార్స్ యూత్ క్లబ్ గౌరవ అధ్యక్షులు స్వర్గ శ్రీ ఆచంటి విజయకుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈయన ఒక కమ్యూనిస్టు కాదు? కానీ నిజాన్ని నిర్భయంగా మాట్లాడే పోరాట యోధుడు? ఈయన ఒక మతోన్మాది కాదు? కుల బేధాలు,మత భేదాలు అవసరం లేదు? ఆధ్యాత్మిక సేవలో ఆలయ నిర్మాణానికి ప్రోత్సహిస్తారు.విన్న వయస్సు నుండి సేవ చేయాలనే దృక్పథం నర నరాల్లో బలపడింది. జీమ్ నా జీమ్ యువత కోసం ఏర్పాటు చేశారు. అక్షర క్రాంతికి నిరాంత ప్రచార హోరులో రథసారధిగా నిలిచారు. అగ్ని బాధితులకు అండగానిలచి ఆదుకున్నారు.వరద బాధితుల సహాయానికి సహచరుడయ్యాడు. నర నరాల్లో మానవత్వం వేల్లి వీరిసిన వ్యక్తుల్లో ఆచంటి విజయకుమార్ మండలానికి ఒక్కరే ఒక్కరు. ఉద్యోగరీత్యా విశాఖ గ్రామీణ బ్యాంక్ లో పనిచేస్తూ వచ్చిన జీతాన్ని పేదల కష్టాలకు ఖర్చు చేసిన వ్యక్తుల్లో ముందు వరుసలో ఉండే వ్యక్తి ఆచంటి విజయ కుమార్, నీతి నిజాయితీగా జనం గొంతులో నాలుకై మంచి పేరు తెచ్చుకున్న మహనీయుడు జనం గుండెల్లో కలకాలం నిలవాలని గ్రామ ప్రజల సౌజన్యంతో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది జయంతి ఉత్సవాలు యంగ్ స్టార్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా యూత్ క్లబ్ అధ్యక్షులు కాళ్ళకూరి శాంతారాం విజయకుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఆయన ఆశయాలు కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో దండా సూరిబాబు మాస్టర్, కోరుకొండ విజయకుమార్,అనకాపల్లి శివకుమార్, బొడ్డేపల్లి జనార్దన్ రావు, ఎర్ర సతీష్ కుమార్, వడగ సూర్యారావు,యూత్ క్లబ్ కార్యదర్శి చంద్రశేఖర్, మల్లిక బుజ్జి తదితరులు పాల్గొని ఘనంగా నివాళిలు అర్పించారు.

డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాటం

భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి)

విశాలాంధ్ర - సోంపేట : ఇటీవల తీసుకున్న కొన్ని నిర్ణ యాలు అటు ఖాతా దారులకు, ఇటు ఏ జెంట్లుకు సమస్యా త్మకంగా మారాయని సోంపేట పరిధిలో గల ఎల్ఐసి ఏజెంట్లు పేర్కొ న్నారు. అటువంటి సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఆలిండియా ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ పిలుపు మేరకు శుక్రవారం సోంపేట ఎల్ఐసి శాటిలైట్ ఆఫీసు వద్ద ఎల్ఐసి ఏజెంట్లు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యాజమాన్యం తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఎల్ఐసి పాలసీలపై బోనస్ పెంచాలని, జీఎస్టి రద్దు చేయాలని, ఏజెంట్ల కమిషన్ పెంచాలని డిమాండ్ చేశారు. క్లా బ్యాక్ క్లాజ్ రద్దు చేయాలని, పాలసీలను పాత పద్ధతిలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఏజెంట్లు వై.వసంతరావు, జి.పద్మలోచన, జి.రామ్మూర్తి, ఎం.వెంకట రమణ, వై.వాసుదేవ్, కె.శ్రీనివాస్, ఎం.మురళి, ఎం.సూర్యం, ఎస్.ఆనంద్, నర్సింగ్ అధికారి అంబికేశ్వరరావు, జానకిరావు తదితరులు పాల్గొన్నారు.

డచ్ బిల్డింగ్ వద్ద దీపావళి సంబరాలు : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : రహదారులు, భవనాల గ్రౌండ్ లో దీపావళి సంబరాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. జిల్లా పర్యాటక మండలి పై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఆయన సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళిని ఆర్అండ్బి గ్రౌండ్లో దీపావళికి ఆర్డీఓ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, పర్యాటక శాఖ అధికారి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లాలో సిక్కోలు సంబరాలు చేద్దామన్నారు. ఫుడ్ ఫెస్టివల్ కూడా ఏర్పాటు చేద్దామన్నారు. ముందుగా రెండు లేదా మూడు రోజుల పాటు ఏర్పాటు చేద్దామని, ప్రజల స్పందన చూసి ఫెస్టివల్ పొడిగింపు ఉంటుందని చెప్పారు. జిల్లాలో గల టూరిజం సర్క్యూట్ ను అభివృద్ధి చేయాలని, సర్క్యూట్లో బస్సులు నడపాలని చెప్పారు. పెద్దపాడు చెరువును అభివృద్ధి చేయాలని చెప్పారు. కాఫీ టేబుల్ బుక్ తయారు చేయాలని ఆర్డీని ఆదేశించారు. పర్యాటక శాఖ ఆర్డీ పి. శ్రీనివాసరావు విజయ ఆదిత్య సాగర్ పార్క్ లో పనులు జరుగుతున్నట్లు వివరించగా చుట్టూ ఫెన్సింగ్ (బౌండరీ) వేయాలని ఆదేశించారు. వజ్రపుకొత్తూరు మండలం లోని శివ సాగర్ బీచ్ వద్ద సమస్యలు లేకుండా చూడాలని వజ్రపుకొత్తూరు మండలం తహసీల్దార్ ను ఆదేశించారు. హిరమండలం వద్ద గల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో వాటర్ స్పోర్ట్స్ గూర్చి ఆర్డీ కలెక్టర్కు చెప్పగా నీటిపారుదల శాఖ డిఈఈ మాట్లాడుతూ అనుమతులకు చీఫ్ ఇంజనీరుకు పంపడమైనదని చెప్పారు. టూరిజం శాఖ వారు వాటర్ స్పోర్ట్స్ చేసుకోవాలని ఆయన ఆదేశించారు. వజ్రపుకొత్తూరు మండలం పూడిలంక బీచ్ వద్ద ఐలాండ్, మెట్టూరులోని వొంకులూరు బీచ్లో ఎర్రమట్టి దిబ్బలు, ఇతర ప్రాజెక్టులు, గ్రామీణ పర్యాటకం, తదితర వాటిపై చర్చించారు. ఈ సమావేశంలో ఆర్డి పి.శ్రీనివాసరావు, వజ్రపుకొత్తూరు తహసీల్దార్, వంశధార డిఈఈ సురేష్ కుమార్, పర్యాటక శాఖ అధికారి నారాయణ రావు, దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ ప్రసాద్ బాబు, పర్యాటక శాఖ ఎఈ మదన్ మోహన్, హెూటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.నాగరాజు, ట్రావెల్ ఏజన్సీలు, తదితరులు పాల్గొన్నారు.

చోరీసొత్తు రికవరీ

విశాలాంధ్ర - పొందూరు : మండలకేంద్రం పొందూరు తిరుమల బంగారం వెండి ఆభరణాల దుకాణంలో చోరీకి పాల్పడిన ఇద్దరు మహిళలను శుక్రవారం ఆరెస్టుచేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. సీఐ వి. సత్యనారాయణ, ఎస్సై వి. సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు. ఈ నెల 9వ తేదీన మండలకేంద్రం పొందూరులోని తిరుమల ఆభరణాల దుకాణంలో విశాఖపట్టణం అల్లిపురానికి చెందిన షేక్ బాను, దేశిరాజు ధనలక్ష్మి అనే ఇద్దరు మహిళలు ఆభరణాల దుకాణంలో కొనుగోలు వచ్చినట్లు నమ్మించి 60 తులాలు (700) గ్రాముల వెండి పట్టీలను దొంగిలించారు. సీసీ టీవీ పుటేజిలో వెండి పట్టీలు దొంగిలించబడినట్లు గుర్తించి పోలీసులకు దుకాణ యజమాని ఫిర్యాదు చేస్తారు. సీసీ టీవీ పుటేజీ ఆధారంగా మహిళలను గుర్తించి ఆభరణాలు స్వాధీనం చేసుకుని అరెస్టు చేస్తారు. అముదాలవలస సీఐ పి సత్యనారాయణ చోరీకి పాల్పడిన వ్యక్తులను వెండివస్తువులను విలేఖరుల సమీవేశంలో ప్రవేశపెట్టారు. చోరీకి పాల్పడినవారిని వేగంగా పట్టుకున్నందుకు సీఐ ఎస్సైలు అభినందించారు.